నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
17వ
కాకినాడ జిల్లా | తూర్పుగోదావరి జిల్లా
కోనసీమ జిల్లా | అల్లూరి సీతారామరాజు జిల్లా
ఆదివారం,15 సెప్టెంబర్ 2024

ఆదిత్య డిగ్రీ కళాశాల అధ్యాపకులకు ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలు

– గురుబ్రహ్మ పురస్కారాలను అందుకున్న అధ్యాపకులను అభినందించిన డాక్టర్ నాయుడు

కాకినాడ,మేజర్‌న్యూస్ : స్థానిక ఆదిత్య డిగ్రీ కళాశాల అధ్యాపకులు గురుబ్రహ్మ పురస్కారాలను అందుకున్నారని ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి ఈ వి ఎల్ నాయుడు తెలిపారు. కాకినాడ సూర్యకళామందిర్లో చేయూత స్వచ్ఛంద సేవా సంస్థ ఏడవ వార్షికోత్సవం జరిగింది. ఈ సందర్భంగా ఆ సంస్థ అధ్యక్షులు డాక్టర్ ఎం రవి మరియు అతిథుల చేతుల మీదుగా ఆదిత్య డిగ్రీ కళాశాల అధ్యాపకులు టీ తేజేశ్వరరావుకు, ఎల్ దివాకర్ రావులకు రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులను, గురుబ్రహ్మ పురస్కారాలను అందించారు. ఈ సందర్భంగా డాక్టర్ నాయుడు మాట్లాడుతూ ఉత్తమ అధ్యాపక అవార్డులను అందుకున్న అధ్యాపకులను అభినందించారు. మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ , విద్యార్థులకు చక్కని దిశా నిర్దేశం చేయాలని కోరారు. అవార్డు గ్రహీతలు చేయూత సంస్థకు, ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి గారికి, డైరెక్టర్ డాక్టర్ నాయుడుకు కృతజ్ఞతలు తెలిపారు. ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులను అందుకున్న అధ్యాపకులను ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, డిగ్రీ కళాశాలల సెక్రటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణ రెడ్డి అభినందించారు. వైస్ ప్రిన్సిపాల్ సత్యనారాయణ,క్యాంపస్‌ఇన్చార్జిమూర్తి,అధ్యాపకులుమరియువిద్యార్థులు అభినందించారు.

కలిసి పని చేద్దాం..

పరిస్థితుల్లో మార్పులు చేద్దాం..

- ప్రభుత్వ ఆసుపత్రుల సేవల పట్ల ప్రజల్లో విశ్వాసం పెంచాలి
- రాజమండ్రి ప్రభుత్వాసుపత్రుల మౌలిక సదుపాయాలు మానవ వనరుల అభివృద్ధికి చర్యలు చేపడతాం
- ప్రజల విశ్వాసం పెంచేలా వైద్య సేవలు అందించేందుకు కృషి చేయాలి
- రోటరీక్లబ్ అధ్వర్యంలో స్ట్రెచర్‌లు, వీల్ చైర్స్ వితరణ అభినందనీయం
- వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్

ఉమ్మడి గోదావరి జిల్లాల సూర్యబ్యూరో : ప్రజల్లో ప్రభుత్వ ఆసుపత్రులలో అందచేసే వైద్య సేవలు పట్ల విశ్వాసం పెంచే ప్రాథమిక బాధ్యత మనపై ఉందని రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు. శనివారం రాజమహేంద్రవరం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి సమీక్ష సమావేశంలో పాల్గొని అనంతరం జిల్లా ప్రభుత్వ బోధన ఆసుపత్రికి మంత్రి స్థానిక ప్రజాప్రతినిధులతో జిల్లా మంత్రితో కలిసి సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి సత్య కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రుల లో అందజేసే వైద్య సేవలో మెరుగైన చికిత్స విధానాలు, మౌలిక సదుపాయాల కల్పన పరిస్థితులలో మార్పులు తిధులు రావడానికి కూటమి ప్రభుత్వం పనిచేస్తుందన్నారు.. వైద్య వృత్తి ఎంతో గౌరవప్రదమైన వృత్తి అని, వైద్య సేవలు అందించేవారు పరిమితులకు లోబడి పని చేయాల్సి ఉంటుందన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో జరిగే లోటుబాటులను అధిగమించేందుకు మార్పు తీసుకురావడంలో వైద్యులు దెబ్బతో కలిసి పనిచేయాలన్నారు. సమస్యలను తెలుసుకుని వాడి పరిష్కారం దిశగా మన బాధ్యతలను మనం నిర్వర్తించాల్సి ఉందని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ఇటీవల కాలంలో మూడు శిశుభరణాలు సంభవించడం ఎంతో బాధను కలిగించిందన్నారు. మన నిర్లక్ష్యం వల్ల పక్క ప్రాణం కూడా పోవడానికి కారణం కారాదని ఆయన పిలుపునిచ్చారు. ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సేవలు పొందేందుకు వచ్చే రోగుల పట్ల చిరునవ్వుతో పలకరించి వైద్య సేవలు అందించడం ద్వారా వారిలో నిబ్బరాన్ని మనోధయాన్ని కల్పించగలుగుతామని మంత్రి సత్య కుమార్ తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్య విధానం కోసం 30 పాయింట్ ఫార్ములా ప్రకారం వైద్య సేవలు అందించేందుకు నిర్దేశ కార్యాచరణ ప్రయాణికులను రూపొందించడం జరిగిందన్నారు. అందుకని భవిష్యత్తులో ఆయా పనులను చేపట్టడం జరిగిందని మంత్రి హామీ ఇచ్చారు. తొలుత రోటరీ క్లబ్ రాజమండ్రి – రోటరీ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గవర్నమెంట్ ఆసుపత్రికి అందచేసిన 10 త్రి సీటర్ ఎయిర్పోర్ట్ వీల్ చైర్స్, 6 ఎస్ఎస్ వీల్ చైర్స్, 6 స్ట్రచ్చర్స్ లని ఆసుపత్రికి అందజేయడం అభినందనీయం అని పేర్కొన్నారు.రోటరీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ పట్టపగలు వెంకట రావు ను మంత్రి అభినందించడం జరిగింది. వైద్య సేవలు పట్ల రోగులు సంతృప్తి వ్యక్తం చేసినా, అయిన కొన్ని లోపాలు ఉన్నాయని పేర్కొన్నారు. 304 మంది వైద్యులు, సిబ్బంది అవసరం కాగా 180 మంది మాత్రమే ఉన్నారని, మౌలిక వసతులు కల్పించడం కోసం ప్రత్యేక దృష్టి పెట్టి దశల వారీగా కల్పించడం జరుగుతుందని అన్నారు. గత ఐదేళ్ళ కాలంలో రాష్ట్రంలో వైద్య రంగాన్ని నిర్లక్ష్యం చేయడంవల్ల నేడు ఈ పరిస్థితి ఏర్పడిందన్నారు. రాజకీయ విమర్శలు తమ వైఖరీకాదని మంత్రి స్పష్టం చేశారు. నర్సింగ్, ఇతర అనుబంధ ఆసుపత్రుల నుంచి స్పెషలిస్ట్ వైద్యులను తీసుకుని రావడం ద్వారా ప్రతి వారంలో నిర్ణీత సమయాల్లో ఆయా వైద్య సేవలు అందించేందుకు కృషి చేయాలన్నారు. ప్రజలకి అందుతున్న వైద్య సేవలు పై సమాచారం తెలుసుకునేందుకు, విద్యార్థులను, స్వచ్ఛంధ సంస్థలు ఆధ్వర్యంలో ఫీడ్ బ్యాక్ తీసుకుని వాటిని పరిష్కారం చేయాలన్నారు. జిల్లా మంత్రి రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ, ఆసుపత్రి నిర్వహణ వ్యవస్థపై, ఇక్కడ వైద్య సేవలు అందించే క్రమంలో. రోగులకు ఎదురవుతున్న సమస్యలు మంత్రి దృష్టికి రావడం జరిగిందన్నారు. వాటిని తిరిగి జరుగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. బయటి వ్యక్తులు ద్వారా రోగులు దోపిడీకి గురవుతున్నరని, ఈ సమస్య పరిష్కారం కోసం అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడం కోసం వైద్య ఆరోగ్యశాఖ మంత్రి హామీ ఇచ్చారని చెప్పారు. ఆయా సదుపాయాలు కల్పించిన తదుపరి ప్రజలకి ఏవిధంగా ఇబ్బందులూ లేకుండా చూస్తామన్న హామీ ఇవ్వాలని కోరారు. శాసనసభ్యులు ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ ఆసుపత్రిలో మార్చురీ గదిలో ఫ్రీజర్స్ ప్రవేటు వ్యక్తులు ఏర్పాటు చేసి, అధిక మొత్తంలో డబ్బు లు వసూలు చేసి, రోగులను దోచు కుంటున్నారని, వాటిని నియంత్రించాలన్నారు. ప్రతి వారం 4 నుంచి 5 గంటలు ఆసుపత్రిలో ఉండి ప్రజలకి అందుతున్న ఆరోగ్య సేవలపై పరిశీలించడం ద్వారా మరింత మెరుగైన చికిత్స విధానాలు అందించడం పై దృష్టి పెట్టామని తెలియ చేశారు. ఈ సమావేశంలో జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డా ఎమ్ లక్ష్మీ సూర్యప్రభ ఆసుపత్రికి సంబంధించిన వివరాలు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అందచేశారు. ఏపీఎమ్ఎస్ఐడిసి డివిజనల్ ఇంజనీర్ కృష్ణా రావు వైద్య కళాశాల భవనాలు నిర్మాణం, మౌలిక సదుపాయాలు కల్పించడం, పురోగతి, వచ్చే విద్యా సంవత్సరానికి చేపట్టనున్న పనుల వివరాలను తెలియ చేశారు. అనంతరం మంత్రి వర్యులు వైద్య కళాశాలను పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా మంత్రి కందుల దుర్గేష్, జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి,శాసనసభ్యులు ఆదిరెడ్డి శ్రీనివాసు, గోరంట్ల బుచ్చయ్య చౌదరి, బత్తుల బలరామకృష్ణ, నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, డా.కామినేని శ్రీనివాస్ , ఆసుపత్రి సూపరింటెన్డెంట్ డా ఎమ్ లక్ష్మీ సూర్యప్రభ, మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ డా బి. సౌభాగ్య లక్ష్మి, ఇతర వైద్యాధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

ఆదిత్య మహిళ కళాశాలలో ఘనంగా హిందీ దివస్ వేడుకలు

కాకినాడ, మేజర్ న్యూస్ : స్థానిక సాంబమూర్తినగర్‌లో గల ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాలలో శనివారం హిందీ భాషా దినోత్సవం ఘనంగా జరిగిందని కళాశాల ప్రిన్సిపాల్ కె. కరుణ తెలియజేశారు. ఈ సందర్భంగా ఆదిత్య డిగ్రీ మరియు పి.జీ కళాశాలల అకడమిక్ డైరక్టర్ డా॥ బి.యి.వి.ఎల్. నాయుడు మాట్లాడుతూ మన రాష్ట్రభాష అయిన హిందీ యొక్క గొప్పతనం, హిందీ భాషను నేర్చుకోవడం వలన కలిగే ప్రయోజనాలను గురించి సమాజంలో సాహిత్యం మంచి పాత్ర పోషిస్తుందని, భాషా గొప్పతనాన్ని, శాస్త్ర పఠనం మరియు భారతీయ సంస్కృతిలో ఇమిడి ఉన్న వైజ్ఞానిక అంశాలను మరియు కృషితో నాస్తి దుర్భిక్షం అని విద్యార్థులకు ఆయన తెలియజేశారు. కళాశాల ప్రిన్సిపాల్ కె.కరుణ మాట్లాడుతూ హిందీ భాష భారతదేశానికి గౌరవ చిహ్నం వంటిదని, భాష ద్వారా జీవన గమ్యాన్ని నేర్చుకోవచ్చని, హిందీ భాష జీవనోపాధిగా కూడా ఉపయోగపడుతుందని తెలియజేశారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ జి.నాగ శ్రీకాంత్ మాట్లాడుతూ హిందీ భాషా దినోత్సవం యొక్క గొప్పతనం మరియు హిందీ భాష పట్ల శ్రద్ధా భక్తులు కలిగి ఉండాలని విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా వ్యాసరచన, వక్తృత్వం, హిందీభాష ఆవశ్యకత పాటలు మొ॥న పోటీలు నిర్వహించి వాటిలో విజేతలుగు నిలిచిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా కళాశాల హిందీ ఉపన్యాసకుడు కె.ఆనందరావు మరియు అధిక సంఖ్యలో విద్యార్థినులు పాల్గొన్నారు.

సముద్ర ఘోషను తలపించిన జగన్ పర్యటన

– ఇన్సూరెన్స్ పాపం కూటమి ప్రభుత్వానిదే

కాకినాడ, మేజర్ న్యూస్ : మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి శుక్రవారం నాటి పర్యటన అనుకున్న దానికంటే ఎక్కువ విజయవంతమైందని వైసీపీ మహిళా విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, గోదావరి జిల్లాల మహిళా జోనల్ కోఆర్డినేటర్, పౌరసరఫరాలశాఖ మాజీ డైరెక్టర్ జమ్మలమడక నాగమణి అన్నారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఇలాకాలో వైయస్ జగన్‌కు అంత జనాధరణ ఉంది అంటే జగన్‌కు ఏమాత్రం ఆదరణ తగ్గలేదు అన్న విషయాన్ని కూటమి నేతలు గుర్తించాలి అన్నారు. శనివారం కాకినాడ రూరల్‌లోని తమ కార్యాలయంలో నాగమణి మీడియా సమావేశం నిర్వహించారు. మహిళలు స్వచ్ఛందంగా తరలివచ్చి మంగళహారతులు ఇచ్చి దేవుడంటూ జగన్‌కు దండాలు పెట్టడం చూస్తే ఆయనకు మహిళలు ఎంత ఆదరణ ఇస్తున్నారో తెలుస్తోంది అన్నారు. యావత్తు మహిళ లోకానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను అన్నారు.ఇక ఈ వరదల కారణంగా రైతులు పూర్తిగా నష్టపోయారని, కనీసం క్రాప్ ఇన్సూరెన్స్ ప్రీమియం కూడా ప్రభుత్వం చెల్లించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించిందని ఆరోపించారు. ఇన్సూరెన్స్ ప్రీమియం చెల్లించలేదు అన్న విషయాన్ని తాము ఆరోపించడం లేదని స్వయంగా అధికారులే అంగీకరించారని గుర్తు చేశారు. ఇప్పటివరకు ప్రీమియం చెల్లించలేదు, దీంతో ఈరోజు వరకు జరిగిన నష్టానికి రైతులకు పంటల బీమా పథకం రాదు. దీనిని దృష్టిలో పెట్టుకొని రైతు ఎంత అయితే నష్టపోయాడో ఆ సమయంలో ఇన్సూరెన్స్ కంపెనీలు ఎంత చెల్లించాల్సి వస్తుందో ఆ మొత్తాన్ని ప్రభుత్వమే రైతుకు చెల్లించాలి అన్నారు. యావత్తు దేశానికి అన్నపూర్ణగా విరాజిల్లే గోదావరి జిల్లాలలో ఈ పరిస్థితి రావడానికి ప్రభుత్వ వైఫల్యం కారణమన్నారు. ఇప్పటికైనా నిర్లక్ష్యం వదిలి ఏలేరు ఆధునీకరణ పై దృష్టిపెట్టాలని ప్రభుత్వానికి సూచించారు. రైతులకు ఇన్సూరెన్స్ పరిహారం చెల్లించేవరకు ప్రభుత్వంపై వైసీపీ మహిళా విభాగం పోరాటం చేస్తుందని నాగమణి హెచ్చరించారు.

చెందన స్వరూపుడు శ్రీ శ్రీనివాసుడు

– భక్త జనంతో పులకించిన వాడపల్లి క్షేత్రం

ఆత్రేయపురం, మేజర్‌న్యూస్ : కోనసీమ తిరుమలగా విరాజిల్లుతున్న వాడపల్లి వెంకటేశ్వరస్వామివారి క్షేత్రం భక్తజనంతో పులకించింది. చెందన స్వరూపుడు శ్రీ శ్రీనివాసుడు తెలుగు రాష్ట్రాల నుండి వచ్చిన భక్తులకు దర్శనమిచ్చి అభయ ప్రదానం చేశారు. ఆలయ ఆవరణ అంతా భక్తుల గోవింద నామస్మరణతో మార్మోగింది. స్వామివారికి సుప్రభాత సేవ, నీరాజనం మంత్రపుష్పం, పుణ్యా వచనం, కళ్యాణం వంటి కార్యక్రమాలను అర్చక బృందం వైభవంగా నిర్వహించారు. తెలుగు రాష్ట్రాల నుండి వచ్చే భక్తులకు ఆర్టీసీ ప్రత్యేక బస్సులు నడిపింది. వచ్చిన భక్తులకు ప్రసాద వితరణ అనంతరం అన్నదానం నిర్వహించారు. శనివారం స్వామివారి ఆదాయం రూ.30 లక్షలు సమకూరింది. కొత్తపేటకు చెందిన బంగారమ్మ తల్లి కోలాటం గ్రూప్ నిర్వహించిన కార్యక్రమం అందరినీ అలరించింది. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా డిప్యూటీ కమిషనర్ భూపతి రాజు కిషోర్ కుమార్, సిబ్బంది ఏర్పాట్లను పర్యవేక్షించారు.

జాతీయ శక్తిని చాటి చెప్పే భాష హిందీ

– హిందీ అధ్యాపకులు కేవీవి సత్యనారాయణ

కాకినాడ, మేజర్ న్యూస్ : స్థానిక ఆదిత్య డిగ్రీ కళాశాల హిందీ విభాగం ఆధ్వర్యంలో హిందీ భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించినట్లు ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి ఈ వి ఎల్ నాయుడు తెలిపారు. హిందీ భాషా దినోత్సవ వేడుకలు ఆదిత్య డిగ్రీ కళాశాలలో ఘనంగా జరిగాయి. జ్యోతి ప్రజ్వలన, ప్రార్థనా గీతంతో ప్రారంభమైన ఈ వేడుకలకు అధ్యక్షత వహించిన డాక్టర్ నాయుడు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ సర్వీసుల్లో ఉద్యోగాలు సాధించాలంటే విద్యార్థులు హిందీ భాషను తప్పనిసరిగా నేర్చుకోవాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సామర్లకోట ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులు కే వి వి సత్యనారాయణ మాట్లాడుతూ హిందీ భాషను ప్రేమించడమంటే దేశాన్ని ప్రేమించేనట్లే అని అన్నారు. జాతీయ శక్తిని చాటిచెప్పే భాష హిందీ అని, గానానికి, ఉపన్యాసానికి అనువైన భాష హిందీ అని, విద్యార్థులు పఠన, భాషణ నైపుణ్యాలను పెంపొందించుకోవాలని అన్నారు. విద్యార్థులు మాతృభాషతో పాటు జాతీయ భాషను కూడా నేర్చుకుని అన్ని రంగాలలో అన్ని అవకాశాలను వినియోగించుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన, ఫాన్సీ డ్రెస్, వక్తృత్వ పోటీల విజేతలకు ముఖ్యఅతిథి చేతులమీదుగా ప్రశంసాపత్రాలను, జ్ఞాపికలను అందించారు. అనంతరం డైరెక్టర్ డాక్టర్ నాయుడు ముఖ్యఅతిథి సత్యనారాయణ ను దుశ్శాలువతో ఘనంగా సత్కరించారు. అనంతరం విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన హిందీ విభాగాన్ని ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, డిగ్రీ కళాశాలల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి సుగుణ రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సత్యనారాయణ, క్యాంపస్ ఇన్చార్జి మూర్తి, హిందీ అధ్యాపకులు ముంతాజ్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

కాకినాడ ఐడిఎ ఆధ్వర్యంలో 'ప్రపంచ ప్రథమ చికిత్స' దినోత్సవం

కాకినాడ, మేజర్ న్యూస్ : స్థానిక నాగమల్లితోట వద్ద ఉన్న శ్రీసత్య దంత వైద్యశాలలో కాకినాడ ఐడిఎ సభ్యుల ఆధ్వర్యాన డా. చిట్ల కిరణ్ చే విద్యార్థులకు ప్రథమ చికిత్స ఎలా చేయాలి మరియు స్పృహ కోల్పోయిన వ్యక్తికి సిపిఆర్ ఎలా చేయాలి అని మానవ మోడల్ (ఖుఅఅవనబఅఅ) మీద అందరికీ అర్థం అయ్యేలా వివరించారు. ఈ సందర్భంగా డా చిట్ల కిరణ్ మాట్లాడుతూ ప్రథమ చికిత్సపై అవగాహన పెంచడానికి మరియు ప్రజలకు క్లిష్టమైన సమయాలలో ప్రాణాలను రక్షించే నైపుణ్యాలను నేర్పడానికి ప్రపంచవ్యాప్తం గా సిపిఆర్ పైన అవగాహన సదస్సులు నిర్వహించాలని అన్నారు. ప్రథమ చికిత్స అందరూ నేర్చుకుంటే ఆపదలలో ఉన్న వారికి ప్రాణాలను కాపాడుతుందని, తక్షణ ప్రథమ చికిత్స అందించడం వలన గాయాలు ప్రాణాంతకంగా మారకుండా నిరోధిస్తుంది అని, ఇది మనుగడ అవకాశాలను గణనీయంగా పెంచుతుందని తెలిపారు.రాష్ట్ర ఐడిఎ కన్వీనర్ డా అడ్డాల సత్యనారాయణ మాట్లాడుతూ ఈ సంవత్సరం ప్రపంచ ప్రథమ చికిత్స దినోత్సవం సెప్టెంబర్ 14, 2024 న జరుపుకుంటున్నారని, ప్రతిఒక్కరూ ప్రథమ చికిత్స పద్ధతులను నేర్చుకుని, ఆచరించడంవల్ల , ప్రమాదాలు మరియు వైద్య అత్యవసర పరిస్థితుల్లో ప్రాణాలను రక్షించడంలో కీలకంగా ఉంటుందని అన్నారు. అత్యవసర పరిస్థితుల్లో తక్షణ సహాయం అందించడం మరియు భద్రతను ఎలా అందించాలనే దానిపై ప్రజలకు అవగాహన కల్పించడానికి వైద్యులందరూ పాటుపడాలని అన్నారు.ఈ కార్యక్రమం లో కాకినాడ ఐడిఎ అధ్యక్షుడు డా. నాగేంద్ర, డా. సిరాజ్, డా. పద్మావతి భవాని, విద్యార్థులు పాల్గొన్నారు.

లోక్ అదాలత్‌లో 127 కేసులు పరిష్కారం

రామచంద్రపురం, మేజర్ న్యూస్ : జాతీయ లోక్ అదాలత్ ఆదేశాల మేరకు రామచంద్రాపురం మండల లోక్ అదాలత్ చైర్మన్, సీనియర్ సివిల్ జడ్జి కే.వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. వీటిలో సివిల్ కేసులు 19, క్రిమినల్ కేసులు 87, పిఎల్‌సి కేసులు 21 కలిపి మొత్తం 127 కేసులు పరిష్కరించినట్లు ఆయన తెలిపారు. వీటి విలువ ఒక కోటి రెండు లక్షల 60 వేల 900 రూపాయలు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి నిజాం శారద, అడిషనల్ జూనియర్ మరియు అడిషనల్ జుడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ వి.నాగేశ్వరరావు నాయక్, లోక్ అదాలత్ సభ్యులు పలివెలసత్యనారాయణ,బండి శ్రీనివాస్, ఎస్.సత్యనారాయణ,లోక్‌అదాలత్‌సిబ్బంది,కక్షిదారులు పాల్గొన్నారు.

ఆత్రేయపురం ఎస్సైగా రాము

ఆత్రేయపురం, మేజర్‌న్యూస్ : ఆత్రేయపురం ఎస్సైగా ఎస్.రాము శనివారం బాధ్యతలు స్వీకరించారు. సఖినేటిపల్లి ఎస్సైగా పనిచేస్తు బదిలీలలో భాగంగా ఆత్రేయపురం ఎస్సైగా నియమితులు ఆయ్యారు. ముందుగా కోనసీమ తిరుమలగా ప్రసిద్ధి చెందిన వాడపల్లి వెంకటేశ్వరస్వామి ఆలయంలో వేద పండితుల ఆశీర్వచనం తీసుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం బాధ్యతలు స్వీకరించగా స్టేషన్ సిబ్బంది పుష్పగుచ్చాలు ఇచ్చి అభినందించారు. ఈ సందర్భంగా ఎస్సై ఎస్.రాము మాట్లాడుతూ శాంతిభద్రతలకు ఆటంకాలు కలిగించకుండా మండల పరిధిలోని 17 గ్రామాల్లో గణేష్ నిమజ్జనం వేడుకలు సిబ్బంది సహకారంతో పూర్తి అయ్యే విదంగా కృషి చేస్తామని అన్నారు.

మంత్రిప్రగడ సత్రంలో అన్న, వస్త్రదానాలు

కాకినాడ,మేజర్‌న్యూస్ : నగరంలోని దేవాదాయశాఖకు చెందిన మంత్రిప్రగడవారి సత్రంలో శనివారం అన్న,వస్త్రదానాలు చేశారు.సత్రం వ్యవస్థాపకులు మంత్రిప్రగడ నరసింహారావు పంతులు 207వ జయంతిని పురస్కరించుకుని ఆలయగ్రేడ్1 కార్యనిర్వహణాధికారి కాళ్ళకూరి సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో జరిగిన ఈకార్యక్రమంకు సిటీ ఎమ్మెల్యే కొండబాబు తనయులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. 2 వేల మందికి పైగా దుప్పట్లు, చీరలు అందచేసి అన్నదానం చేశారు. దేవాదాయ శాఖ కాకినాడ డివిజన్ ఇన్స్పెక్టర్ వడ్డి ఫనీంద్ర కుమార్ హాజరయ్యారు. ప్రతి ఏటా సెప్టెంబర్14వ తేదీనసత్రం పెట్టి ఆస్తులు రాసిచ్చిన నరసింహారావు పంతులు జయంతి రోజు ఈకార్యక్రమం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందని ఈఓ సుబ్రహ్మణ్యం తెలిపారు. ప్రతి విద్యా సంవత్సరంలో రోజు రెండుపూటలా భోజనాలు పెడుతున్నట్లు ఆయన తెలిపారు.

ఏలేరు వరద ప్రభావంతో మండలంలో 104 ఇళ్ళకు నష్టం

పెద్దాపురం, మేజర్ న్యూస్ : పెద్దాపురం మండల పరిధిలో ఇటీవల ఏలేరు వరద ఉధృతి కారణంగా ఏలేరు పరివాహక ప్రాంత గ్రామాలైన కాండ్రకోట, మర్లావ, పలు గ్రామాలలో వీఆర్వోలు నష్టాన్ని (ఎమ్యూనరేషన్) ఉన్నతాధికారుల ఆదేశం మేరకు నిర్వహించారని తహశీల్దార్ సిహెచ్.వెంకటలక్ష్మీ తెలిపారు. వీటికి సంబంధించి 104 ఇళ్ళకు నష్టం వాటిల్లినట్లు తహశీల్దార్ తెలిపారు. దీనిపై ఉన్నతాధికారులకు నివేదిక పంపించడం జరిగిందని రెవెన్యూ వర్గాలు తెలిపాయి.

లోక్ అదాలత్‌లో రాజీ కేసులు పరిష్కారం

రంపచోడవరం జెఎఫ్ఎం కోర్టులో జరిగిన లోక్ అదాలత్‌లో ఇరువర్గాలు రాజీ పడిన కొన్ని కేసులు పరిష్కారం చేశారు. మండల న్యాయ సేవాధికార కమిటీ ఆధ్వర్యంలో రంపచోడవరంలో శనివారం జాతీయ లోక్ అదాలత్ నిర్వహించడం జరిగింది. ఈ లోక్ అదాలత్‌లో రంపచోడవరం, అడ్డతీగల కోర్టులు పరిధిలోని మొత్తం 24 క్రిమినల్ కేసులుతో పాటు యన్.ఐ.యాక్ట్-3 కేసులు పరిష్కారం చేసి నగదు రూ.12,65,000లు రాజీ చేయడమైందని జె.ఎఫ్.సి. మేజిస్ట్రేట్, మండల న్యాయసేవాదికార సంస్థ చైర్మన్ పి.బాబు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు టి.వీరబాబు, కె.శ్రీధర్, చుక్క సంతోష్ కుమార్, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా మహాభారత మంగళ మహోత్సవం

కాకినాడ, మేజర్ న్యూస్ : ముంబయి శ్రీ సత్యధ్యాన విద్యాపీఠ కులపతి మాహులి విద్యా సింహాచార్య చే గత 22 సంవత్సరాలు నిరంతరం శ్రీ మహాభారత ప్రవచనాలు జరిగింది. వాటి ముగింపు (మంగళ) సందర్భంగా ఉత్తరాది మఠాధిపతులు శ్రీ సత్యాత్మతీర్థ స్వామీజీ మరియు సిరూర్ మఠాధిపతి శ్రీ వేదవర్ధనతీర్థ స్వామీజీ సమక్షంలో మంగళమహోత్సవ కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా ఆధ్యాత్మిక చరిత్రలోనే సువర్ణాక్షరాలతో లిఖించబడే విధంగా నిర్వహించబడింది. ఇంతటి గొప్పసమారంభాన్ని తెలుగు రాష్ట్రాల ఉత్తరాధిమఠ శిష్యులుకు మరియు మాధ్వగృహస్తులకు అందిచాలన్న భావనతో ప్రత్యేక వ్యాసాన్ని రూపోందిచామని కాకినాడ మాధ్వసభ కమిటీ సంయుక్త కార్యదర్శి డా॥ యాతగిరి వేంకట పరశురామ్ అన్నారు.ఉత్తరాది మఠాధిపతులు శ్రీ సత్యాత్మతీర్థ స్వామీజీ 29వ చాతుర్మాస్య కార్యక్రమాన్ని ముంబయి నగరంలో వున్న ఉత్తరాధి మఠప్రాంగణంలో నిర్వహిస్తున్నారని వివరించారు.కాకినాడ మాధ్వసభ కమిటీ బృందం ఇటీవల ముంబయి లోవున్న స్వామిజీని దర్శించుకన్నామని కార్యవర్గ సభ్యులు రాచూరి శేషగిరిరావు తెలిపారు. మాధ్వసభ కమిటీ ఆధ్వర్యంలో బృహతీసహస్ర యాగాన్ని ఘనంగా నిర్వహించామని వాటి ప్రసాదమైన రజిత కలసాన్ని కార్యదర్శి కోపల్లె శేషగిరి రావు సారధ్యంలో కమిటీ సభ్యుల బృందం స్వామిజీకి అందచేసి ఆశీర్వాదాన్ని పొందారని వివరించారు. మాహులీ ఆచారిచే సుమారు 75 వేల గంటలపాటు ఈ ప్రవచన కార్యక్రమం 22 సంవత్సరాలలో జరిగింది. మహాభారత మంగళ కార్యక్రమంలో మరొక విశేషమేమిటంటే ఆచారించే రచించబడిన శ్రీమద్ భగవద్గీత, భాష్యం, ప్రమేయదీపిక అను మూడు గ్రంథాలపై ప్రత్యేకంగా కన్నడంలో రచించిన గ్రంధరాజాన్ని ఇరువురు స్వామీజీలు ఆవిష్కరించారు. మాహులీ ఆచారిచే 108 భారత గ్రంథాలను వివిధ పండితులకు దానము చేయడమే కాక యజ్ఞయాగాలు నిర్వహించి పలు సందర్భాలలో అన్నదానకార్యక్రమాన్ని కూడా భక్తితో నిర్వహించారు.

శ్రీ సత్యాత్మ తీర్థ స్వామీజీ అను గ్రహభాషణ చేసూ మహాభారత ప్రవచన కార్యక్రమం నిర్విఘ్నంగా 22 సంవత్సరాల పాటు

ప్రవచన రూపంలో సమాజానికి అందించడం ద్వారా ఎంతోమంది ప్రభావితులై వాటిలోని అంశాలను ఆచరణలోకి తీసుకువచ్చారని అభినందించారు. ఈ గ్రంథాలను పండితులకు దానం చేయడమే కాక వారి వారి గ్రామాలు, నగరాలు మరియు పట్టణాలలో ఆధ్యాత్మిక ప్రవచనాల ద్వారా ప్రజలందరినీ ధర్మమార్గంలో తీసుకురావాలన్న మాహులీ ఆచార్ సంకల్పం సద్వినియోగం అయ్యిందన్నారు. వారి శిష్య బృందం దేశంలో అనేక చోట్ల అద్భుతమైన ప్రవచన కార్యక్రమాలను నిర్వహిస్తున్నారని స్వామిజీ అన్నారు. వేదవ్యాసులు మరియు మధ్వాచార్యులు వారి అనుగ్రహాన్ని మాహులీ ఆచార్ పూర్తిగా పొందారని ఆశీర్వదించారు.

మాహులీ ఆచార్ రచించిన అపూర్వగ్రంధాన్ని స్వామిజీ ఆవిష్కరించిన సందర్భంగా తిరుమల నుండి శ్రీవేంకటేశ్వరస్వామి శేషవస్త్రం, తోమాల మరియు ప్రసాదాన్ని తిరుమల ఉత్తరాధి మఠాధికారి పండిత శ్రవచార్ చే స్వామిజీకి సమర్పించగా వాటిని స్వామిజీ భక్తితో కళ్ళకు అద్దుకుని వాటిని స్వీకరించారు. స్వామివారి శేషవస్త్రాన్ని మాహులీ ఆచార్‌ని సత్కరించారు.స్వామివారి నిర్మాల్యపుష్పాలను అందించి ఆశీర్వదించారు. అనంతరం శ్రీమద్ మహాభారత గ్రంధాలను స్వామిజీలు ప్రత్యేక పూజలు నిర్వహించి మంగళారతులు చేసారు. గ్రంధపూజా ప్రసాదాన్ని

మహులీ ఆచార్‌కు శ్రీసత్యాత్మతీర్థ స్వామిజీ అందచేసారు. కార్యక్రమంలో బెంగళూరు జయతీర్థ విద్యాపీఠ కులపతి పండిత గుత్తల రంగాచార్, ప్రిన్సిపాల్ పండిత సత్యధ్యానాచార్ కట్టి, మఠ ఉన్నతాధికారి పండిత విద్యాధీశాచార్ గుత్తల్, సుధా పండితులు కానుగోవి వాసుదేవాచార్, రొట్ట పాండురంగాచార్, పద్మనాభాచార్ చిట్టగుప్ప, రఘోత్తమాచార్, విజయసింహాచార్, జయతీర్థాచార్ పగడాల, మళఖేడ కృష్ణాచార్, ముకుందాచార్య, భారీసంఖ్యలో పండితులు పాల్గొన్నారు. ముంబయి శ్రీ సత్యధ్యాన విద్యాపీఠ కులపతి పండిత మాహులీ ఆచార్ పుత్రులు విశ్వప్రజ్ఞాచార్ (చిక్కాచార్) ఈకార్యక్రమాన్ని అద్భుతరీతిలో చేసి వ్యాఖ్యానం అందరి ప్రశంసలు పొందింది.ఉత్తరాది మఠాధిపతులు శ్రీ సత్యాత్మతీర్థ స్వామీజీ 29వ చాతుర్మాస్య కార్యక్రమాన్ని ముంబయి నగరంలో వున్న ఉత్తరాధి మఠప్రాంగణంలో నిర్వహిస్తున్నారని, కాకినాడ మాధ్వసభ కమిటీ బృందం ఇటీవల ముంబయి లోవున్న స్వామిజీని దర్శించుకన్నామని కార్యవర్గ సభ్యులు రాచూరి శేషగిరిరావు తెలిపారు.మాధ్వసభకమిటీ ఆధ్వర్యంలోబృహతీసహస్ర యాగాన్ని ఘనంగా నిర్వహించామని వాటి ప్రసాదమైన రజిత ప్రధానకలశాన్ని కార్యదర్శి కోపల్లె శేషగిరిరావు సారధ్యంలో కమిటీ సభ్యుల బృందం స్వామిజీకి అందచేసి ఆశీర్వాదాన్ని పొందారని వివరించారు.

డొక్కా సీతమ్మ అన్నపూర్ణదేవి సేవా సంఘం ద్వారా ప్రతి శనివారం అన్న దానం

కాకినాడ, మేజర్ న్యూస్ : డొక్కా సీతమ్మ అన్నపూర్ణదేవి సేవా సంఘం ద్వారా అన్నర్తులకు ప్రతి శనివారం దాతలు మిత్రుల సహాయ సహకరాలతో అన్న దానం చేస్తున్నాట్లు సానా సతీష్ బాబు ఫౌండేషన్ చైర్మన్ తలాటం హరీష్ తెలిపారు. కాకినాడ టూటౌన్ మునిసబువీధిలో గల డొక్కా సీతమ్మ అన్నపూర్ణదేవి సేవా సంఘం కార్యాలయం వద్ద అన్నదాన కార్యక్రమం జరిగింది. కార్యక్రమానికి చైర్మన్ తలాటం హరీష్ అధ్యక్షత వహించగా టూటౌన్ కానిస్టేబుల్ బ్రహ్మజీ అల్లుడు హరిప్రభుశ్రీ, తన్మయి దంపతులు ముఖ్యఅతి ధులుగా పాల్గొని అన్న దాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. పెద్ద సంఖ్యలో అన్నార్తులు తరలివచ్చి అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా తలాటం హరీష్ మాట్లాడుతూ గత 11 వారాలుగా ప్రతి శనివారం అన్నప్రసాదం పంపిణీ చేస్తున్నామన్నారు. ఈ వారం కార్యక్రమానికి సహకరించిన హరిప్రభు శ్రీతన్మయి దంపతులు, కోటయ్య స్వీట్స్ అధినేత రామకుమార్, ఇతర దాతలకు హరీస్ కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మజీ దంపతులు, సురేష్, కోటేశ్వరరావు, హరీస్ స్పోర్ట్స్ శ్రీను, మణికంఠ, కృష్ణవేణి, సతీష్, కాకినాడ జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేసన్ ప్రెసిడెంట్ మంగా వెంకట శివరామకృష్ణ, పిడకా శేషు, కరప తాతీలు, మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

మోక్షగుండం విశ్వేశ్వరయ్యకు గణిత చదరంతో సాయి వంశీ



సామర్లకోట, మేజర్ న్యూస్ : భారతదేశం గర్వించదగ్గ ఇంజనీరు, పండితుడు, రాజనీతిజ్ఞుడు. మైసూరు సంస్థానానికి 1912 నుంచి 1918 దివానుగా పనిచేశాడు. 1955లో ఆయనకు భారతదేశ అత్యున్నత పౌర పురస్కారం భారతరత్న లభించింది. అతను ప్రజలకు చేసిన సేవలకు గాను బ్రిటిష్ ప్రభుత్వం తరపున ఐదవ కింగ్ జార్జి నైట్ కమాండర్ ఆఫ్ ది ఆర్డర్ ఆఫ్ ఇండియన్ ఎంపైర్ బిరుదునిచ్చి సత్కరించాడు. భారతదేశంలో ఆయన జన్మదినమైన సెప్టెంబర్ 15ను ఇంజనీర్స్ డేగా జరుపుకుంటారు. మైసూరులో గల ఆనకట్ట కృష్ణరాజ సాగర్‌కు అతను చీఫ్ ఇంజనీర్‌గా పనిచేశాడు. హైదరాబాద్‌ను మూసీనది వరదల నుండి రక్షించడా నికి పథకాలు రూపొందించారు.ఆయన 163వ జయంతి పురస్కరించుకుని సామర్లకోట పట్టణానికి చెందిన ప్రముఖ గణితావధాని, బెంగళూరు ప్రముఖ మల్టీ నేషనల్ కంపెనీ కెప్ జెమిని ఉద్యోగి తోటకూర సాయి వంశీ గణిత చదరంతో శు భాకాంక్షలు తెలిపి తన అభిమానాన్ని చాటుకున్నారు. ఈ చదరం లో అడ్డు వరుసలు మొత్తం, నిలువ వరుసల మొత్తం కర్ణాల మొత్తం ఇలా పలు విధాలుగా ఎటు కూడిన 163 వచ్చే విధంగా చదరం రూపొందించడం అభినందనీయం..

రాక్ సిరమిక్స్ ఇండియాచే నిత్యావసర సరుకులు పంపిణీ

సామర్లకోట, మేజర్ న్యూస్ : స్థానిక రాక్ సిరమిక్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ పరిశ్రమ వరద బాధితుల సహాయార్థం నిత్యావసర సరుకులు పంపిణి కార్యక్రమాన్ని కిర్లంపూడి మండలం రాజుపాలెం గ్రామం మరియు పరిసర వరద ప్రభావిత గ్రామాలలో కంపెనీ ప్రతినిధులు శనివారం హెచ్ ఆర్ హెడ్ టి నిరజ్ కుమార్ , టైల్స్ ప్లాంట్ హెడ్ వినోద పైక వాసుదేవ , శానిటరీ వేర్ హెడ్ చెల్ల దురై , జనరల్ మేనేజర్ సప్లై చైన్ మానేజ్మెంట్ రాజిందర్ సింగ్ మాన్, చీఫ్ కౌన్సిల్ డాక్టర్ శేషగిరి రావు , సేఫ్టీ మేనేజర్ బాలాజీ , పబ్లిక్ రిలేషన్స్ మేనేజర్ వి జి ఎస్ కుమార్ మరియు ఇతర కంపెనీ అధికారులు చేతుల మీదగా పంపిణి చేయడం జరిగింది. అదే విధంగా వరద బాధితుల సహాయార్థం ముఖ్యమంత్రి సహాయ నిదికి తమ వంతుగా ఆర్థిక సహాయం చేయడం జరిగింది అని రాక్ సిరామిక్స్ మానేజ్మెంట్ తెలిపింది.

నేషనల్ యూత్ ఫెస్టివల్‌లో ఆదిత్య విద్యార్థినుల ప్రతిభ

కాకినాడ,మేజర్‌న్యూస్ : స్థానిక సాంబమూర్తి నగర్‌లో గల ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాలకు చెందిన విద్యార్థినులు జిల్లా స్థాయి యువజనోత్సవాలలో చురుగ్గా పాల్గొని వివిధ అంశములలో బహుమతులు సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ కె.కరుణ తెలిపారు. ఈ సందర్భంగా ఆదిత్య డిగ్రీ మరియు పి.జి. కళాశాల అకడమిక్ డైరెక్టర్ డా॥ బి.యి.వి.యల్ నాయుడు మాట్లాడుతూ జిల్లాయువజన సంక్షేమ శాఖ సెట్రాజ్ వారి అధ్వర్యములో నిర్వహించిన జిల్లాస్థాయి యువజనోత్సవాలు -2024 లో ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాలకు చెందిన విద్యార్థినులు పాల్గొని నైపుణ్యాన్ని ప్రదర్శించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో హస్తకళలు, జానపదగేయాలు, జానపదనృత్యం, సైన్స్ అండ్ టెక్నాలజిలో ఆవిష్కరణ నేపద్య పోటీలు నిర్వహించి యువతను ప్రోత్సహిస్తున్నందుకు అభినందనలు తెలిపారు. ఆదిత్య మహిళ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కె. కరుణ మాట్లాడుతూ ఈ పోటిలలో భాగంగా తమ విద్యార్థినులు ప్రతిభ చూపారు అని తెలుపుతూ, సైన్స్ అండ్ టెక్నాలజి ఆవిష్కరణ నేపధ్య పోటీలలో ఎ.మౌనిక మరియు బృందం ద్వితీయ బహుమతి, జి.కృప మరియు బృందం తృతీయ బహుమతి, జానపద గేయ పోటీలలో వి. అమృత తృతీయ బహుమతి మరియు కె.శృతి మరియు బృందం తృతీయ బహుమతి సాధించిన విద్యార్థినులను అభినందించారు. అలాగే ఈకార్యక్రమానికి విద్యార్థినులను ప్రోత్సహించిన కళాశాల ఎన్.ఎస్.ఎస్. ప్రొగ్రాం ఆఫీసర్ పి.సురేఖదేవి, కె.నవ్య మరియు కాకినాడ సెట్రాజ్ విభాగాన్ని కళాశాల వైస్ ప్రిన్సిపాల్ జి.నాగ శ్రీకాంత్ అభినందించారు.

టిడ్కో గృహాల సమస్యను 6 నెలలో పూర్తి చేస్తా

- ఎమ్మెల్యే చినరాజప్ప

సామర్లకోట, మేజర్ న్యూస్ : సామర్లకోట పట్టణ శివారులో వున్న టిడ్కో గృహాల సమస్యను 6 నెలల్లో పూర్తి చేయడం జరుగుతుందని పెద్దాపురం శాసన సభ్యులు నిమ్మకాయల చినరాజప్ప పేర్కొన్నారు. శనివారం వరద ముంపుకు గురైన టిట్కో నిర్వాసితులకు హుస్సేన్ పురం గ్రామ ప్రజలు సహకారంతో అందించిన నిత్యవసర సరు కులు పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే చిన రాజప్ప పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఏలేరు వరద ప్రభావంతో టీడ్కో సముదాయల నిర్వాసితులు ఇబ్బందులకు గురవుతున్నారని,ఏలేరు ఏటు గట్టును పరిశీలించి, టిట్కో గృహ సముదాయాల చుట్టూ ప్రహరీ కట్టి నీరు కట్టడికి కృషి చేయడం జరుగుతుందని,కొన్ని ప్లాట్స్ లో విద్యుత్ సంబంధిత పనులు పెండింగ్ లో వున్నాయని, లోన్‌కి సంబంధించి లబ్ధిదారుల ఇబ్బందులను ముఖ్యమంత్రి చంద్ర బాబునాయుడు దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని సమస్యలు అన్నిటినీ 6 నెల్లలో పూర్తి చేసి లబ్ధిదారులకు అందజేయడం జరుగుతుందని ఎమ్మెల్యే రాజప్ప పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కుమారస్వామి,కంటే బాబు, బడుగు శ్రీకాంత్,యార్లగడ్డ చిన్ని బలుసు వాసు కార్యకర్తలు,అధికారులు పాల్గొన్నారు.

చారిత్రాత్మక నేపథ్యం కలిగి నగరం రాజమహేంద్రవరం

రాజమహేంద్రవరం,మేజర్‌న్యూస్: చారిత్రాత్మక నేపథ్యం కలిగి రాజమహేంద్రవరంలో నిర్మించిన వైద్య కళాశాలను, జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రి సందర్శించి రోగులకు అందిస్తున్న సేవలపై సమీక్షించడం జరిగిందని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ పేర్కొన్నారు. శనివారం రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ జిల్లా ప్రధాన ఆసుపత్రి, వైద్య కళాశాల సందర్శన సందర్భంగా పాత్రికేయులతో మాట్లాడుతూ రోకులకు సకాలంలో వైద్య సేవలు అందించే దిశగా కుమారి 350 మంది వైద్యులు ఉంటే, 750 కి పై గా బెడ్స్ ఉన్నాయన్నారు.రోజుకు వెయ్యికి పైగా ఓపీలు ఉంటాయన్నారు.ఆస్పత్రిలో మౌలిక సదుపాయాలు, సిబ్బందికి జీతభత్యాలు ఇచ్చే విధాన్ని గత ప్రభుత్వం ఏమాత్రం పట్టించు కోలేదు అన్నారు. రాజమండ్రి జి జి హెచ్‌లో 304 మంది వైద్యులు వైద్య

సిబ్బంది ఉండాల్సి ఉండగా 180 మంచి మాత్రమే ఉన్నారన్నారు. ఆసుపత్రిలో 98 మంది సూపర్ స్పెషాలిటీ ఉంటే 28 ఖాళీలు ఉన్నాయన్నారు. నూతన వైద్య కళాశాలలో మౌలిక సదుపాయాలు ఫ్యాకల్టీ లేకుండా వైద్య విద్యను విద్యార్థులకు ఎలా అందిస్తారని గత ప్రభుత్వానికి తెలియాలని మంత్రిగా చేస్తున్నారు. ఒక ప్రభుత్వం వైద్య రంగంలో 2500 కోట్ల రూపాయలు బకాయి ఉందని, కూటమి ప్రభుత్వం ఏర్పడిన రెండు నెలల కాలంలోనే 652 కోట్లు వైద్య ఆరోగ్య రంగానికి చెల్లించడం జరిగిందన్నారు.

శృంగార వల్లభ స్వామిని దర్శించుకున్న భక్తులు

- వేదపండితుల ఆధ్వర్యంలో పుష్పాలతో స్వామి వారికి ప్రత్యేక అలంకరణ

పెద్దాపురంరూరల్,మేజర్‌న్యూస్ : పెద్దాపురం మండలం, తిరుపతి గ్రామంలో వేంచేసియున్న శ్రీశ్రీ శృంగార వల్లభ స్వామిని శనివారం వేలాది సంఖ్యలో భక్తులు దర్శించు కోవడం జరిగింది. ఈ సందర్భంగా కార్యనిర్యాణాధికారి వడ్డి శ్రీనివాస రావు మాట్లాడుతూ ప్రత్యేక దర్శనం టికెట్ల ద్వారా రూ.1,10,400/-, అన్నదాన విరాళాల ద్వారా రూ.49,593/-లు, కేశఖండన ద్వారా రూ.8,400/-, తులాభారం ద్వారా రూ.950/- లడ్డూ ప్రసాదాల ద్వారా రూ.17,460/- మొత్తం రూ.1,86, 843/-లు స్వామివారికి ఆదాయం రావడం జరిగిందని తెలిపారు. స్వామివారిని పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించడం జరిగింది. అలాగే దేవస్థానం తరపున ఉదయం పులిహోర ప్రసాదం పంపిణీ చేశారు. అనంతరం భక్తులు అన్నదాన కార్యక్రమంలో పాల్గొని, స్వామి వారి ప్రసాదం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో వేదపండి తులు పెద్దింటి నారాయణాచార్యులు, పెద్దింటి పురుషోత్తమా చార్యులు, పెద్దింటి గోపాలాచార్యులు, ఆలయ సిబ్బంది కృష్ణ, మోహనరావు, సత్యనారాయణ, ఇతర స్వచ్ఛంద సేవకులు, వేలాది సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

వరద బాధితులకు అన్నదానం చేసిన కొమ్మని వీర్రాజు దంపతులు

కూనవరం, మేజర్ న్యూస్ : కూనవరం మండలం కోతుల గుట్ట వద్ద వరద బాధితులకు ఏర్పాటుచేసిన పునరావాస కేంద్రాలలో తలదాచుకున్న 300 మందికి కొమ్మని వీర్రాజు దంపతులు శనివారం అన్నదానం నిర్వహించారు. కొమ్మని పవన్ ఆర్థిక సహాయంతో ఈ కార్యక్రమం నిర్వహించినట్లు వీర్రాజు తెలిపారు.

ఎక్సైజ్‌లో సెబ్ విలీనం

- ఉద్యోగ సంఘాల నాలుగేళ్ళ కృషి ఫలితం

- పునరేకీకరణపై హర్షం వ్యక్తం చేసిన సంఘ మినిస్టీరియల్ రాష్ట్ర అధ్యక్షులు రతన్ కుమార్

కాకినాడ, మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎక్సైజ్‌లో సెబ్ విలీనం చేస్తూ తీసుకున్న కీలక నిర్ణయాన్ని ఉద్యోగ సంఘాల ప్రతినిధులు స్వాగతించారు. గత ప్రభుత్వంలో తీసుకున్న తప్పుడు నిర్ణయంపై నాలుగేళ్లుగా ఉద్యోగ సంఘాలు వ్యతిరేకిస్తూ చేసిన కృషికి నేడు కూటమి ప్రభుత్వంలో ఫలితం దక్కింది. ఇటీవల జరిగిన మంత్రి వర్గ సమావేశంలో దీనిని ఆమోదించడంతోపాటు, అధికారిక ఉత్తర్వులు జారీ చేయడం పై ఉద్యోగ సంఘాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయి.నాలుగేళ్ళుగా విభజింపబడి ఉన్న ప్రొహిబిషనల్ & ఎక్సైజ్‌శాఖను రాష్ట్ర ప్రభుత్వం పునరేకీకరణ చేసిన సందర్భంగా సంఘ మినిస్టీరియల్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.జి.రతన్ కుమార్ హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక ఎపిఎన్జీఓ భవన్‌లో మాట్లాడుతూ గత ప్రభుత్వం వారియొక్క ముందుగా నిర్ణయించుకున్నటువంటి రహస్య ఎజెండాను అమలు చేయుటకు మరియు స్వలాభాపేక్షతో వ్యాపారం చేయుటకుగానూ ఎక్సైజ్‌శాఖను అసంబద్ధంగా, అక్రమంగా రాత్రికి రాత్రి విభజించి స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో (ఎస్ఈబీ)ను సృష్టించి ఎక్సైజ్ శాఖను నిర్వీర్యం చేశారని, ఇది గమనించిన నూతన ప్రభుత్వం పై విషయాలను పరిశీలించి, సంఘ విజ్ఞప్తులను కూడా పరిగణనలోనికి తీసుకొని ఎస్ఈబీ విభాగాన్ని రద్దు చేసి ఎక్సైజ్‌శాఖను తిరిగి పునర్వ్యవస్థీకరించడం జరిగిందన్నారు.ఈ సందర్భంగా సంఘ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.జి.రతన్ కుమార్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మరియు ఎక్సైజ్‌శాఖ మంత్రి కొల్లు రవీంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈకార్యక్రమంలో ఏ.పి.ఎన్.జి.జి.ఓ రాష్ట్ర అధ్యక్షులు కే.వి.శివారెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చౌదరి పురోషతం నాయుడు,రాష్ట్ర ఉపాధ్యక్షులు పసుపులేటి శ్రీనివాస్, ఎన్.వి.రమణ, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరి జగదీశ్ మరియు ఏ.పి.ఎన్.జి.జి.ఓ జిల్లా అధ్యక్షులు గుద్దటి రామామోహనరావు, జిల్లా కార్యదర్శి పి.వెంకటకృష్ణ, పశ్చిమ, కృష్ణ అధ్యక్షులు విద్య సాగర్, సహఅధ్యక్షలు మట్టపర్తి వెంకటేశ్వరరావు ఉపాధ్యక్షులు పాలపర్తి మూర్తి బాబు, సరేళ్ళ చంద్రరరావు, కాకినాడ యూనిట్ అధ్యక్షులు ఎ.సత్తిరాజు పాల్గొన్నారు.

గొల్లప్రోలులో వరద బాధితులకు కిట్లు పంపిణీ

గొల్లప్రోలు, మేజర్ న్యూస్ : గొల్లప్రోలు అరుంధతి పేటలో ఇటీవల సంభవించిన వరద వినయానికి అరుంధతిపేట చుట్టూ మొలలోతు నీటిలో జీవనం గడిపిన వరదబాధితులకు శనివారం గొల్లప్రోలు తాసిల్దార్ కె.వి. సత్యనారాయణ ఆధ్వర్యంలో 300 బియ్యం కూరగాయలు ఆయిల్ ప్యాకెట్లు పప్పులు, ఉప్పుతో కూడిన కిట్లు కింద రెవెన్యూ సచివాలయం సిబ్బంది పంపిణీ చేపట్టారు.

33 ఎకరాలలో చేపల చెరువులకు నష్టం

– మత్స్య శాఖ ఇన్‌స్పెక్టర్ కె.ప్రకాశరావు

పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ : కాకినాడ జిల్లాలోని పెద్దాపురం, గండేపల్లి, సామర్లకోట, పెదపూడి మండలాల పరిధిలో ఇటీవల కురిసిన అధిక వర్షాలతో పాటు, ఏలేరు వరద ప్రభావంతో పెద్దాపురం మండల పరిధిలో జి.రాగంపేట, పెద్దాపురం పట్టణ పరిధిలో గల నలుగురు చేపల చెరువుల రైతులకు సంబంధించి 25.3 ఎకరాలలో చెరువులు నీట మునిగి నష్టం వాటిల్లిందని, సామర్లకోట మండల పరిధిలో ఒక రైతుకు సంబం ధించి 8.1 ఎకరాల చేపల చెరువులు నీట మునిగి నష్టం వాటిల్లినట్లు మత్స్య శాఖ ఇన్‌స్పెక్టర్ కొప్పాడ ప్రకాశరావు తెలిపారు. ఈ సర్వేలో వారి వెంట మత్స్య శాఖ సహాయకులు పద్మ, ఆయా మండలాల మత్స్య శాఖ సహాయకులు, సిబ్బంది పాల్గొన్నారు. దీనికి సంబంధించి జిల్లా మత్స్య శాఖ ఉన్నతాధికారులకు నివేదిక పంపినట్లు మత్స్య శాఖ ఇన్‌స్పెక్టర్ ప్రకాశరావు తెలిపారు.

త్రాగునీటి వాటర్ ట్యాంక్‌ను ప్రారంభించిన మంత్రి సుభాష్

రామచంద్రపురం, మేజర్ న్యూస్ : స్థానిక కృత్తివెంటి పేర్రాజు పంతులు జూనియర్ కళాశాల నందు శిరిగినీడి ప్రసాద్ మిత్ర బృందం ఏర్పాటు చేసిన విద్యార్థులకు అవసరమైన తాగునీటి పథకాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ప్రారంభించారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యా యులు టి.వీర్రాఘ వరెడ్డి, విద్యార్థులు వాసంశెట్టి సుభాష్‌ని ఘనంగా సత్కరిం చారు. ఈ కార్యక్రమంలో స్కూల్ మేనేజ్ కమిటీ చైర్మన్ కె.వి.వి.ఎస్. గంగరాజు, విద్యార్థులు, కాలేజీ అధ్యాపకులు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చేయూత సేవలు అభినందనీయం

– మంత్రి సుభాష్

కాకినాడ, మేజర్ న్యూస్ : చేయూత స్వచ్ఛంద సేవా సంస్థ సప్తమ వార్షికోత్సవం సందర్భంగా స్థానిక సూర్యకళామందిర్‌లో శనివారం ఆత్మీయ సమావేశం చేయూత వ్యవస్థాపక అధ్యక్షులు మొండి రవికుమార్ అధ్యక్షతన వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా విచ్చేసిన రాష్ట్ర కార్మిక శాఖా మాత్యులు వాసంశెట్టి సుభాష్ మాట్లాడుతూ ఉద్యోగ ఉపాధ్యాయులు తలచుకుంటే ఏదైనా సాధ్యమేనని మరోసారి నిరూపించడం కళ్ళారా చూస్తున్నామని, ప్రభుత్వానికి సహక రిస్తూ ఎంతో మంది అభాగ్యుల జీవితాలలో వెలుగులు నింపుతున్న చేయూత సంస్థ సేవలు వెలకట్టలేనివని కితాబిచ్చారు. ప్రత్యేక అతిథిగా విచ్చేసిన శాసనమండలి సభ్యులు పరుచూరి అశోక్ బాబు మాట్లా డుతూ ఉవ్వెత్తున సి.పి.ఎస్.ఉద్యమాన్ని నడిపించిన ఉద్యోగ, ఉపాధ్యా యులు తాము పేద ప్రజలు జీవితాలలో వెలుగులు కూడా నింపగల మని నిరూపిస్తూ 7 సంవత్సరాలుగా వెలకట్టలేని సేవలను రాష్ట్ర ప్రజలకు అందించడం చూస్తుంటే భవిష్యత్తు లో ఈ చేయూత సంస్థ మరెన్నో ఉన్నత లక్ష్యాలను సాధించి కొన్ని లక్షలమంది అభాగ్యులకు అండగా నిలుస్తుంది అనడంలో అతిశయోక్తి లేదన్నారు. ఈ సంస్థను స్థాపించిన మొండి రవికుమార్, ఎమ్.ఏ.అలీమ్, చింతా నారాయణ మూర్తి, షేక్ వల్లీ భాషా మరియు ఇతర కార్యవర్గ సభ్యులను అభినందిం చారు. నిత్యాన్నదానానికి సహకరిస్తున్న ఆదిత్య విద్యా సంస్థల డైరెక్టర్లు

ఎన్.శృతి రెడ్డి, ఎన్. సుగుణారెడ్డిలు హాజరై చేయూత భవన్‌లో చిన్నారులకు తమ విద్యా సంస్థలలో ఉచిత విద్యను అందిస్తామని తెలియజేసారు. ముఖ్య అతిథిలుగా విచ్చేసిన మాజీ పిఠాపురం శాసన సభ్యులు వర్మ, జనసేన జిల్లా అధ్యక్షులు తుమ్మల బాబు, జనసేన కాకినాడ సిటీ అధ్యక్షులు తోట సుధీర్, ఎ.పి.జె.ఎ.సి. రాష్ట్ర చైర్మన్ శివారెడ్డి, ఎ.పి.ఎన్.జి.ఒ.రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పురుషోత్తమ నాయుడు, ఎస్.టి.యు.రాష్ట్ర అధ్యక్షులు ఎల్.సాయి శ్రీనివాస్, పి.ఇ.టీలు, అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు లంక జార్జి, ఎ.పి.ఎన్. జి.ఒ. వెస్ట్ కృష్ణా జిల్లా అధ్యక్షుడు కె.విద్యాసాగర్, ఎన్.జి.ఒ. రాష్ట్ర నాయకులు పసుపులేటి శ్రీనివాస్, జిల్లా అధ్యక్షులు జి. రామ్మోహన్ కార్యదర్శి కృష్ణ ఎ.పి.సి.పి.ఎస్.ఇ.ఎ. రాష్ట్ర పూర్వపు అధ్యక్షులు రొంగల అప్పలరాజు, ప్రధాన కార్యదర్శి సి.ఎమ్. దాస్ ల చేతుల మీదుగా 7 మండలాల భవిత సెంటర్‌లకు లక్షా యాభై వేల రూపాయల విలువగల స్పీచ్ థెరపీ మెషీన్‌లు అందజేశారు. విభిన్న ప్రతిభావంతులకు ఆర్థిక సహాయం చేసారు వీల్‌చైర్లు అందించారు. వైద్యానికి చేయూతలో భాగంగా కొంతమంది లబ్దిదారులకు ఆర్థిక సహాయం అందించారు. విద్యకు చేయూతలో భాగంగా ఆరుగురు విద్యార్థులకు చెక్ లు అందించారు. కార్యక్రమంలో భాగంగా దేశానికి వెన్నుముక నిలిచే ఆదర్శ రైతులను, దేశాన్ని కంటికి రెప్పలా కాపాడుతున్న సైనికులను మరియు ఉత్తమ ఉపాధ్యాయులుగా సేవలందిస్తున్న రాష్ట్రవ్యాప్తంగా గల అనేకమంది ఆదర్శ ఉపాధ్యాయులను, సామాజిక సేవాకారులను ఘనంగా సత్కరించారు. కాకినాడ జిల్లా సైన్స్ అధికారి శ్రీనివాస్ వినీల్, కోనసీమ జిల్లా సైన్స్ అధికారి మరియు వ్యాఖ్యాత జి.వి. సుబ్రహ్మణ్యం, కాకినాడ జిల్లా చేయూత అధ్యక్షురాలు సురభి శారద, చింతా పవన్ కళ్యాణ్, కర్రి వీర శివ, తోట స్వామి, ఇ. వెంకన్న, మాధవ్, అంగర లక్ష్మి, తేజస్వి, దేగల లక్ష్మి, ఝాన్సీ, సత్యకీర్తి, చక్రి, మాధవ్ తదితరులు పాల్గొన్నారు.

ఈ నెల 17 నుండి అక్టోబర్ 1 వరకు స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాలు

కాకినాడ,మేజర్‌న్యూస్ : జిల్లాలో ఈ నెల 17 నుండి అక్టోబర్ 1 వరకు స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతు ందని జిల్లా కలెక్టర్ షన్మోహన్ సగిలి ఒక ప్రకటనలో తెలిపారు. అక్టోబర్ 2 మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకొని ఈ నెల 17 నుండి అక్టోబర్ 1 వరకు స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాలు జరుగుతాయని, అక్టోబర్ 2న స్వచ్ఛ భారత్ దివస్‌గా జరుపుకో వడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.స్వచ్ఛతా సేవా కార్యక్ర మాల్లో భాగంగా జిల్లాలో 3 రకాలు కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు. ఈ నెల 17న ప్రారంభోత్సవం ఉంటుందని, 18 నుండి అక్టోబర్ 1 వరకు పలు కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుం దన్నారు. స్వచ్ఛతాకి భగీదారిలో భాగంగా తల్లి పేరుతో ఒక మొక్కను నాటడం, మెప్మా, డ్వాక్రా, స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో స్థానిక స్వచ్ఛతా కార్యక్రమాలపై అవగాహనా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. విద్యుత్, నీటిని ఆదా, ప్లాస్టిక్ నిరోధం, తాగు నీటిని క్లోరినేషన్ చేయడం, ఆరోగ్యకరమైన జీవితం తదితర అంశాలపై అవగాహన కలిగించడం జరుగుతుందన్నారు. సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం, పార్కులలో గ్రామలో సేల్ఫీ పాయింట్‌లను ఏర్పాటు చేయడం, సాలిడ్ వేస్ట్ భవనాలకు పెయింటింగ్ చేయడం, అన్ని విద్యా సంస్థలలో స్వచ్ఛతా ప్రతిజ్ఞ చేయించడం స్వచ్ఛ పంచాయత్, వార్డ్‌లలో పోటీలు నిర్వహించడం, ర్యాలీలు, మానవ హారం నిర్వహించడం తదితర కార్యక్రమాలు జరుగుతాయన్నారు.

సంపూర్ణ స్వచ్ఛతా – స్వచ్ఛతా లక్షిత్ కార్యక్రమంలో భాగంగా నీటి నిల్వలు ఉన్న చోట్లను గుర్తించి బ్లీచింగ్ చల్లడం, ఘన వ్యర్థాలను తరలించడం, పార్కుల, డ్రైనేజ్, రహదారుల, విద్యా సంస్థల, వాణిజ్య సముదాయాల క్లీనింగ్, పబ్లిక్ స్థలాల్లో సుందరీకరణ తదితర కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. సఫాయి మిత్ర సురక్ష శివిర్ కార్యక్రమంలో భాగంగా వైద్య ఆరోగ్య సేవలు, పారిశుధ్య పనివారిని గుర్తించి పిపిఈ కిట్లను అందించడం, ప్రభుత్వ పథకాలను అందించడం, లబ్దిదారుని ఆయా పథకాలకు మాపింగ్ చేయడం, మొబైల్ హెల్త్ క్యాంపుల నిర్వహణ, సఫాయి మిత్రలకు ఆరోగ్య అవగాహనా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. బాలల సురక్షా కార్యక్రమాలు, వాక్సినేషన్ డ్రైవ్, పోషకాహార పంపిణీ, హెల్త్ ఇన్సురెన్సు నమోదుకు సహకారం, స్కిల్ డెవలప్మెంట్ వర్క్ షాప్స్, ఆఖరున సన్మాన కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు. కార్యక్రమాలు మూడు రకాలుగా అన్ని మండల కేంద్రాల్లో, మున్సిపాలిటీలలో, నియోజకవర్గం పరిధిలో జరుగుతాయని, ప్రజా ప్రతినిధులు కూడా పాల్గొనేలా చూడాలని అధికారులకు ఆదేశిం చారు. అక్టోబర్ 2వ తేదీన స్వచ్ఛ భారత్ దివస్ ఉత్సవంతో కార్యక్రమాలు ముగుస్తాయని జిల్లా కలెక్టర్ షన్మోహన్ సగిలి తెలిపారు.

కులమతాలకు అతీతంగా జరిగే కేరళ రాష్ట్ర ప్రజల సంప్రదాయ పండుగ ఓనం పండుగ

కొవ్వూరు, మేజర్ న్యూస్ : కులమతాలకు అతీతంగా జరిగే కేరళ రాష్ట్ర ప్రజల సంప్రదాయ పండుగ ఓనం పండుగ అని కొవ్వూరు హెూలీ ఏంజల్స్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ కరస్పాండెంట్ వీ. నెల్సన్ అంటోనీ అన్నారు. కేరళ రాష్ట్ర ప్రజల సాంప్రదాయ పండుగ అయిన ఓనం పండుగను శనివారం కొవ్వూరు పట్టణంలోని హెూలీ ఏంజెల్స్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ నందు ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా కరస్పాండెంట్ నెల్సన్ ఆంటోనీ మాట్లాడుతూ అసుర రాజైన మహాబలి చక్రవర్తి రాజ్యంలో ప్రజలు సుఖ సంతోషాలతో జీవించేవారని ,మహా బలి చక్రవర్తి పాతాళ ప్రవేశం గావించబడిన తరువాత రాజ్యంలోని ప్రజలను చూసేందుకు అవకాశం కల్పించారన్నారు.

మహావిష్ణువును శరణు కోరగా విష్ణుమూర్తి సంవత్సర కాలంలో ఒకరోజు రాజ్యంలో ప్రజలను చూసేందుకు వెళ్లవచ్చునని వరం ఇవ్వగా అసుర రాజైన మహా బలి చక్రవర్తి పాతాళ లోకం నుండి భూలోకమునకు వచ్చే పర్వదినం ఓనం పండుగ జరుపుకోవడం జరుగుతుందని అన్నారు. ప్రతి ఇంట సిరిసంపదలు కురిపించే ఓనం పండుగ రోజు మహా బలి చక్రవర్తి వచ్చేందుకు ప్రతి ఇంట పువ్వులతో రంగవల్లులను దిద్ది కొబ్బరి మువ్వలతో ప్రత్యేక అలంకరణలు చేసి మహాబలి చక్రవర్తిని ప్రతి ఇంట ఆహ్వానించడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఓన్లీ ఏంజెల్స్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ డైరెక్టర్ నెల్సన్ ఉపాధ్యాయిని,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

'బేసిక్ ఇంజనీరింగ్ స్కిల్స్' అనే అంశంపై ఒకరోజు అవగాహన సదస్సు

కాకినాడ, మేజర్ న్యూస్ : జెఎన్‌టియుకె ప్రాంగణంలో శనివారం ఉదయం అలూమ్ని ఆడిటోరియం నందు ఐఐఐపి&టి డైరెక్టరేట్ మరియు పైడా గ్రూప్ ఆఫ్ కాలేజీస్ సంయుక్త ఆధ్వర్యంలో 'బేసిక్ ఇంజనీరింగ్ స్కిల్స్' అనే అంశంపై విద్యార్థులకు ఒకరోజు అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమానికి ఇన్‌ఛార్జి ఉపకులపతి ప్రొ.కెవిఎస్‌జి.మురళీకృష్ణ ముఖ్యఅతిథిగా విచ్చేయగా, విశిష్ట అతిథిగా రాష్ట్ర కార్మిక శాఖామంత్రి వాసంశెట్టి సుభాష్, అతిథులుగా ఖతార్‌లోని గాక్శ+ూ కంపెనీ సీనియర్ ప్రొడక్షన్ ఎగ్జిక్యూటివ్ మరియు విజ్జేశ్వరంలోని రెస్ట్ ప్రైవేట్ లిమిటెడ్ ఛైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్ డా.రేఖపల్లి శ్రీనివాస్, పైడా విద్యాసంస్థల సెక్రటరీ పైడా సత్య శ్రీరామ్‌లు పాల్గొనగా ఐఐఐపి&టి డైరెక్టర్ ప్రొ.బి.టి.కృష్ణ కన్వీనర్‌గాను, పైడా కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ ఆర్&డి డైరెక్టర్ డా.పి.వంశీకృష్ణ రాజా కో–కన్వీనర్‌గా వ్యవహరించారు. ఈ సందర్భంగా ఇన్‌ఛార్జి ఉపకులపతి ప్రొ.కెవిఎస్‌జి.మురళీకృష్ణ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ఇంజనీర్‌గా ఉన్నతంగా ఎదగడానికి విశ్లేషణాత్మక ఆలోచన, కమ్యూనికేషన్ స్కిల్స్, సమస్యలను పరిష్కరించడంలో నైపుణ్యం, సాంకేతిక నైపుణ్యాలు, సమిష్టి కృషి వంటి అంశాలు ముఖ్యమన్నారు.

ఈ కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర కార్మిక శాఖామంత్రి వాసంశెట్టి సుభాష్ విచ్చేసి విద్యార్థులను ఉద్దేశిస్తూ తమ కలలను సాకారం చేసుకుని బంగారు భవిష్యత్తుగా రూపుదిద్దుకునేందుకు ఈ కార్యక్రమం ఎంతో ఉపకరిస్తుందన్నారు. భవిష్యత్తులో యువ శాస్త్రవేత్తలుగా, ఇంజనీర్లుగా సమాజానికి ఉపయోగపడే శక్తిగా తయారవ్వాలని సూచించారు. ఐఐఐపి&టి డైరెక్టర్ ప్రొ.బి.టి.కృష్ణ మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాలను జెఎన్‌టియుకె అనుబంధ కళాశాలల్లో నిర్వహించడంలో భాగంగా నేడు పైడా విద్యాసంస్థల విద్యార్థులకు బేసిక్ ఇంజనీరింగ్ స్కిల్స్ అను అంశంపై సదస్సు నిర్వహించామన్నారు. అనంతరం అతిథులు విద్యార్థులకు ఇంజనీరింగ్ స్కిల్స్‌పై పలు అంశాలను వివరించారు.ఈ కార్యక్రమంలో ఇన్‌ఛార్జి రిజిస్ట్రార్ ప్రొ.వి.రవీంద్రనాథ్, పైడా కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ డిప్యూటీ డైరెక్టర్ కె.రవీంద్రరెడ్డి, ప్రిన్సిపాల్ డా. సూర్య ప్రకాశ్, వైస్ ప్రిన్సిపాల్ కె.రవికుమార్, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మల్లేశ్వరంలో వినాయకచవితి వేడుకలలో భాగంగా భారీ సమారాధన

పెరవలి, మేజర్ న్యూస్ : మల్లేశ్వరం గ్రామంలో వినాయక చవితి సందర్భంగా సెప్టెంబర్ 14వ తేదీ శనివారం ఉదయం కూటమి పార్టీలైన తెలుగుదేశం జనసేన బిజెపి పార్టీల సమన్వయంతో మేడిచర్ల బుజ్జి ఆధ్వర్యంలో బ్రహ్మాండమైన అన్న సమారాధన కార్యక్రమం జరిగింది. ఈ అన్న సమారాధన కార్యక్రమంలో వివిధ రకాలైన పిండి వంటలతో బ్రహ్మాండమైన భోజనాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి మల్లేశ్వరం మరియు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు పెరవలి మండలంలోని కూటమి నాయకులు కార్యకర్తలు హాజరై శ్రీ వినాయక స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

విద్యుత్ బాధిత కుటుంబానికి రూ.50 వేలు ఆర్థిక సహాయం అందజేసిన హెల్పింగ్ హాండ్స్



కొనవరం, మేజర్ న్యూస్ : కొనవరం మండలం పల్లూరు గ్రామానికి చెందిన ఆవుల వెంకటరామరావు ఎలక్ట్రీషియన్ (28) తండ్రి బాబు, ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తగిలి మృతి చెందారు. ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని వాట్సాప్ గ్రూపు ద్వారా సందేశం ఇవ్వగా మానవతా దృక్పథంతో స్పందించి రూ. 50032 లు ఆర్థిక సహాయం అందించారు.

ఆపదలో ఉన్న కుటుంబానికి ఆదుకోవటా నికి సహృదయంతో స్పందించి ఆర్థికంగా సహకరించిన ప్రతి ఒక్కరికి హెల్పింగ్ హాండ్స్ మిత్ర బృందం ఆవుల సంతోష్ కుమార్, కర్నాటి సాయి ప్రదీప్, ఆవుల వెంకటేష్ మరియు సభ్యులు కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు ఆవుల ఉపేంద్ర, ఆవుల గురవయ్య, ఆవుల మురళీకృష్ణ, కర్నాటి శ్రీను, శ్రీమంతుల వెంకట రమణ, ఆవుల గల కృష్ణ, పరిటాల వెంకట్, నస్కూరి వెంకటాద్రి, కరక సర్వేశ్వరరావు పలువురు పాల్గొన్నారు.

రాజీ మార్గమే రాజ మార్గం

– జాతీయ లోక్ అదాలత్‌లో కేసులు సత్వర పరిష్కార దిశగా చర్యలు

– జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత

రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ : జాతీయ లోకాదలత్‌లో వివిధ కేసులు సత్వర పరిష్కార దిశ గా చర్యలు తీసుకోవడం జరుగుతోందని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, గంధం సునీత అన్నారు. శనివారం 3 వ జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమంలో జిల్లా జడ్జి గంధం సునీత పాల్గొని లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గంధం సునీత మాట్లాడుతూ రాజీ మార్గ మే రాజ మార్గం అన్నారు. ఉమ్మడి తూర్పు గో దావరి జిల్లాలో స్పెషల్ లోకాదలత్, జాతీయ లోకాదలత్ లో గత సంవత్సరంలో 100 కోట్లు రూపాయల వరకు లబ్ధిదారులకు నష్ట పరిహారం చెల్లించడం జరిగిందన్నారు. సుప్రీం కోర్ట్, హైకోర్టు వారి ఆ దేశాల మేరకు ఇన్సూరెన్స్, సివిల్ తగాదాలు, మోటారు వాహన ప్రమాదాలు, రాజీ పడతగ్గ క్రిమినల్ కేసుల పరిష్కారం లబ్ధిదారులు చేసుకోవ చ్చన్నారు. వివిధ కేసులు రాజీ పడదగిన కేసుల పరిష్కారా నికి చొరవ చూపేందుకు రాజీ మార్గం ద్వారా కక్షి దారులకు సత్వర న్యాయం చేయాలనే లక్ష్యంతో డిఎల్ ఎస్ ఏ పని చేస్తుందని తెలిపారు. జాతీయ లోక్ అదాలత్ ద్వారా తక్షణం రాజీ చెయ్యడం వల్ల ఉభయులకు సత్వర న్యాయం జరుగుతుందని, ఇందువల్ల ఇన్సూరెన్స్ కంపెనీ లకు కూడా ఎంతో మేలు జరిగే అంశం అని పేర్కొన్నారు. కక్షి దారుల్లో లోకాదలత్ లపై మరింతగా అవగాహన పెంచి సత్వర న్యాయం జరి గేలా చర్యలు తీసుకోవడం మనందరి సామాజిక బాధ్యత అని తెలిపారు. రాజీ పడతగ్గ కేసులను జాతీయ లోకాదలత్ లో రాజీ మార్గం ద్వారా 4 గురు లబ్ధిదారులకు నష్ట పరిహారం అవార్డు ఇవ్వడం జరిగిందన్నారు. నేషనల్ ఇన్సూరెన్స్ కంపెనీ ద్వారా అగ్ని ప్రమాదం జరిగిన సందర్భంగా అడబాల దేవి ప్రసాద్ ని వారికి కోటి ఆరు లక్షల రూపాయలు, శ్రీరామ్ జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీ ద్వారా మాధురి శివశంకర్ వారికి 60 లక్షల రూపాయలు, టాటా జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీ ద్వారా బి. మహేష్ కు మార్ వారికి 25 లక్షల రూపాయలు, ఓరియంటల్ ఇన్సూ రెన్స్ కంపెనీ ద్వారా జి సతీష్ కుమార్ వారికి 20 లక్షల 75 వేల రూపాయలు లబ్ధిదారు లకు చెక్కులు అందించారు. ఈ కార్యక్రమంలో 1వ అద నపు జిల్లా న్యాయమూర్తి ఆర్. శివకుమార్, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి మరి యు సీనియర్ సివిల్ న్యాయ మూర్తి, కె.ప్రకాష్ బాబు, రాజమండ్రి బార్ అసోసియేషన్ సెక్రటరీ, పి.రమేష్, అదనపు జిల్లా న్యాయమూర్తులు, సీని యర్ సివిల్ న్యాయమూర్తులు జూనియర్ సివిల్ జడ్జిలు, లాయర్లు, డిఎల్ ఎస్ఎ సిబ్బం ది, కక్షి దారులు, ఇన్సూరెన్స్ కంపెనీ ప్రతినిధులు, అధికారు లు తదితరులు పాల్గొన్నారు. నోట్ :– లోకాదలత్‌లో పరిష్కరించిన గణాంకాల వివరాలను రాత్రి 8.30 గంటలకు అందజేయడం జరుగుతుంది.

జాతీయ లోక్ అదాలత్‌లో 237 కేసులు రాజీ పరిష్కారం

పెద్దాపురం,మేజర్‌న్యూస్: శనివారం పెద్దాపురం అన్ని కోర్టులలో జాతీయ లోక్‌అదాలత్ కార్యక్రమం నిర్వహించారు. ఈ లోక్ అదాలత్‌కు మొత్తం 3 బెంచ్‌లు ఏర్పాటు చేయగా మొదటి బెంచ్‌కు జి.చంద్రమౌళీశ్వరి (7వ అదనపు జిల్లా జడ్జి), ఎస్.మురళీ శ్రీనివాస్ అడ్వకేట్ మెంబర్లుగా, రెండవ బెంచ్‌నకు డా.కె.దీప దైవకృప (సీనియర్ సివిల్ జడ్జి), బి.వి.పద్మావతి అడ్వకేట్ మెంబర్లుగా, మూడవ బెంచ్‌నకు జె.బుల్లెమ్మ (అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి), ఎస్.దుర్గారావు అడ్వకేట్ మెంబర్లుగా వ్యవహరించగా, సివిల్ కేసులు, క్రిమినల్ కేసులు, మోటార్ వాహనాల ప్రమాదపు కేసులు, ప్రీ లిటిగేషన్ బ్యాంక్ కేసులు, ప్రి లిటిగేషన్ బిఎస్ఎన్ఎల్ కేసులు, క్రిమినల్ చలానాలకు సంబంధించి మొత్తం 237 కేసులు ఈ జాతీయ లోక్ అదాలత్‌లో రాజీ చేయడం జరిగినట్లు ఒక ప్రకట నలో భాగంగా కోర్టు వర్గాలు తెలిపాయి. వచ్చిన కక్షిదారులకు ఇన్నర్‌వీల్ క్లబ్ పెద్దాపురం వారు త్రాగునీరు మరియు పులిహోర పాకెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు వేదుల సుబ్రహ్మణ్యం, పలువురు న్యాయవాదులు, కక్షిదారులు, తదితరులు పాల్గొన్నారు.

ఆపదలో నేను ఉంటా... సమస్యపై పోరాడుదాం..

– ఆయుర్వేద వైద్యులు జమాల్ ఖాన్

కొనవరం, మేజర్ న్యూస్ : ఎవరికైనా ఆపద అని తెలిస్తే నేను ఉన్నాను అంటూ భరోసా ఇచ్చి సమస్య పరిష్కరిస్తూ ప్రజల మన్ననలను పొందుతూ, వరద బాధితులకు దేవుడు అయినా ప్రముఖ ఆయుర్వేద వైద్యులు డా. జమాల్ ఖాన్ కు కొనవరం పంచాయతీ యువత మస్జీద్ వద్ద ఘనంగా దుస్సాలువాతో సత్కరించారు. శనివారం నాడు మస్జీద్ లో యువతతో ములాఖత్ అయిన వైద్యులు జమాల్ ఖాన్ యువత అన్ని రంగాలలో ముందు ఉండి సమస్యలకై పోరాడాలి అని, ఎవరికి ఎటువంటి ఆపద ఉందని తెలిసినా వెంటనే స్పందించే తత్వం రావాలని అన్నారు. అదే విధంగా శబరి గోదావరి మధ్య ఉన్న కొనవరం 2022 వరదల సమయంలో సర్వం కోల్పోయిన విషయం తెలిసిందే. ఆ తరుణంలో మా జె.కే. ట్రస్ట్ ద్వారా అనేక కార్యక్రమాలు చేయడం జరిగింది అని అన్నారు. ప్రతీ ఏటా శబరి గోదావరి మధ్యలో ఉన్న కొనవరం ప్రజలకు అందుబాటులో ఉంటూ ఎటువంటి సహాయానికి అయినా వెనకడుగు వేయబోను అని, పోలవరం ప్యాకేజీ పై నివేదికలు తయారు చేసి ప్రభుత్వానికి మీ అందరి ద్వారా అందిద్దాం అని అన్నారు. కొనవరం సర్పంచ్ మల్లంపల్లి హేమంత్ గాంధీ మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా యువత ముందుకు వచ్చి ప్రభుత్వానికి మా బాధలు వివరించి పోలవరం ప్యాకేజీ త్వరతగిన ఇచ్చేలా ప్రయత్నం చేసే విధంగా సీఎం చంద్రబాబుకి, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు నివేదికలు అందించి సమస్యను వివరించాలని అనుకుంటున్నాం అని అన్నారు. నా తరపున మీకు ఎటువంటి సహకారం కావాలన్నా అందిస్తానని వైద్యులు జమాల్ ఖాన్ హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బత్తుల.వెంకటేష్, దాసరి. యేసు, జల్లారపు.రవీంద్ర, దాసరి. కాశి, మొగదాల నాగు, ఉల్లూరి.ప్రసాద్, మారపాక.శ్రీను, సింగులూరి.రవి, మల్లంపల్లి.సాయి,చెలికాని.వెంకీ, మేడిది.శివరాం, మోతుకురి వెంకన్న, ఎడ్ల.శ్రీరాం, పునుగుపాటి.పవన్, యడ్ల.రాంబాబు,గొట్టాల రాజు,ఎల్లాజి, సోడే.మహేంద్ర, బెల్లం.శ్యాంసుందర్ తదితరులు పాల్గొన్నారు.